# ప్యాకేజీకి అమ్ముడు పోయే వ్యక్తిని కాదు

## – సర్పంచ్ చెన్న మోహన్



పాలేరు, అక్టోబర్ 26(తీన్మార్ న్యూస్): గ్రామ అభివృద్ధి కోసం నిత్య ప్రయత్నించాను కానీ కూసుమంచి గ్రామానికి ఒక్క సీసీ రోడ్ కూడా ఇవ్వలేదు. మండల నాయకులే సీసీ రోడ్లను వారి గ్రామాలకు తీసుకెళ్లారనీ కూసుమంచి సర్పంచ్ చెన్న మోహన్ ఆరోపించారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు బెబీ స్వర్ణ కుమారితో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. డబ్బుకు తీసుకొని అమ్ముడు పోయాను అంటూ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. నేను ఒక్క రూపాయి తీసుకున్న రుపాయకు 2రూపాయలు ఇస్తానని కూసుమంచి సర్పంచ్ చెన్న మోహన్ అన్నారు. ఇటీవల గ్రామంలోకి వెళ్తే ప్రజలు దళితబందు, గొర్రెల పంపిణీ, డబుల్ బెడ్ రూం ఇల్లు వంటి పథకాలు ఎందుకు అమలు చేయలేదని అడగడమే కాకుండా బీఆర్ఎస్ మాయ మాటలు ఇక నమ్మం బీఆర్ఎస్ కి ఓటు వేయమని చెప్పేశారు. పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా మాత్రమే న్యాయం జరుగుతుందని నమ్మి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళడం జరిగిందినీ అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు చేసిన పనులకు డబ్బుకు రాక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, సీనియర్ నాయకులు ఎండీ అఫీజుద్దీన్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, జొన్నలగడ్డ రవి కుమార్, బారి వీరభద్రం, బజ్జూరి వెంకట్ రెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ అలి, గుండా దామోదర్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంచిరెడ్డి న్ని భారీ మెజార్టీతో గెలిపించాలి

## – రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి

## – ఇంటింట తిరుగుతూ ఎన్నికల ప్రచారం





ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 4,5 వార్డుల్లో పాదయాత్ర నిర్వహించి కాలనీవాసులతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్ని కల మ్యానిపెస్టోను మహిళలకు, రైతులకు వివరించారు. రాష్ట్రంలో 93 లక్షల మంది రేషన్‌కార్డు దారులకు బీమా సౌకర్యం, సౌభాగ్య లక్ష్మి కింద రూ.3వేలు, దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలు, సామాజిక పెన్షన్లు రూ.5 వేలు, రూ. 400లకే సిలిండర్, రైతులకు రైతుబంధు పెంపు వంటి పథకాలను వివరించారు. కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు యాచారం సుజాత రవీందర్, మంద సుధాకర్, తాళ్ల మహేష్ గౌడ్, ఆకుల సురేష్, కౌన్సిలర్లు భాను జగన్, నాయకులు నీలం భాను, యాచారం, రవి మల్లేష్, యువజన నియోజకవర్గ అధ్యక్షులు చేరుకొని రాజు, షబ్బీర్, కొంద్రు రవి, రవి, బుర్ర రమేష్, కొండ ప్రవీణ్ మార్కెట్ డైరెక్టర్ కిరణప్ప, బిఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వినోద్ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షులు శివకుమార్, గడ్డం రాములు వివిధ వార్డుల అధ్యక్షులు మోబిన్ రవికృష్ణ, చింతపట్ల కుమార్, ఏదుల అశోక్, ప్రభు, కె వి రమేష్, రాజు, నీలంపాలు రవీందర్, వినోద్, పార్టీ శ్రేణులు, నాయకులు, బస్తి ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం కాషాయీకరణ దిశగా మరో అడుగు

## – ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో ఎన్సిఇఆర్టి పాఠ్యపుస్తకాలు
## – ఇండియా స్థానం లో భారత్ అని మార్పు
## – తక్షణమే వెనక్కి తీసుకోవాలి
## – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్



ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(తీన్మార్ న్యూస్): దేశంలో పాఠ్యంశాలను కషాయికరణ చేయడానికి ఆరెస్సెస్ అడుగుజాడల్లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఇఆర్టీ) సాంఘీక శాస్త్రం సిలబస్ రూపోందించే కమిటీ 12వ తరగతి వరకు అన్ని సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాలలో ఇండియాకు బదులు భారత్ ను అని పిలవాలని సూచించింది. ఇది దేశ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైనది, ఇప్పటికే న్యూ ఢిల్లీలో జరిగిన జీ20 సమ్మిట్ సమయంలో చర్చ జరిగింది ఈ సమ్మిట్ లో పాల్గొనే దేశాలకు, ఆతిథ్యం ఇచ్చే ఆహ్వానం పై "ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా"కి బదులుగా "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ " అని పంపి వివాదానికి తెర లేపారు. ఇది కోనసాగింపుగా విద్యార్థుల పాఠ్యాంశాల్లో కూడా ఆరెస్సెస్ తన ఎజెండా అమలు జరిగేలా చూడడానికి ఈ ప్రయత్నం చేస్తోంది. అందుకే ప్యానెల్ ఛైర్మన్ అయిన చరిత్రకారుడు,ప్రొఫెసర్ మరియు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త అయిన ఇస్సాక్ (రిటైర్డ్), నేతృత్వంలోని ఫ్యానెల్ సాంఘిక శాస్త్రా పాఠ్యాంశాల్లో 'హిందూ పరాజయాలు'పై ఉన్న ప్రాధాన్యతను తగ్గించాలని కమిటీ సిఫార్సు చేసింది. ఎన్సీఇఆర్టీ సూచనలు భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నదని ఎస్ఎఫ్ఐ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. ఆర్టికల్ 1(1) స్పష్టంగా, ఇండియా అంటే భారత్, రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుంది". అనేక సంస్థలు తమ పేర్లలో 'ఇండియా'ను చేర్చుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కమిటీ పాఠ్యాంశాల్లో ఈ సిఫార్సు గందరగోళాన్ని సృష్టించే అవకాశం ఉంది. వాస్తవానికి, అధికార బిజెపికి 'భారత్' మరియు రెండింటి పట్ల చిత్తశుద్ధి లేదు. ఈ పేరు మార్పు అనేది ప్రధానంగా రాజకీయ దురుద్దేశాలు రెచ్చగొట్టి తమకు అనుకూలంగా మార్చుకోవాలని లక్ష్యంతో బిజెపి చేసిన వ్యూహం. ఈ ఎన్సీఇఆర్టీ ప్రతిపాదనను తిరస్కరించాలని మేము మా దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి ఆధ్వర్యంలో జరిగిన 4 క్లస్టర్ల సమావేశం



మంగపేట, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): గురువారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా నాలుగు క్లస్టర్లు ఇన్చార్జులు హాజరై 27, 28,29 తేదీలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రతి గడపగడపకు చేర్చే విధంగా ఎమ్మెల్యే సీతక్కని అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నాలుగు క్లస్టర్లు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



యాచారం, అక్టోబర్ 26(తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో భాగంగా గురువారం రోజు నందివనపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ, బిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా బిఎన్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి సాయశక్తులా కృషి చేయాలని, అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించిందేకు బాగా కష్టపడాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముదిగొండ -కొణిజర్ల మేరీ మాటి మేరా దేశ్ బ్లాక్ లెవెల్ అమృత్ కలశ యాత్ర

## – నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు









ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(తీన్మార్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు అకౌంట్స్ మరియు ప్రోగ్రాం అధికారి కమరతపు భానుచందర్ సహకారంతో లో మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ముదిగొండ మరియు కొణిజర్ల మండలాలు కలిపి బ్లాక్ లెవెల్ అమృత కలశ యాత్ర మేళతాళాలతో, కోలాటాలతో ఘనంగా నిర్వహించారు. భారతదేశంలోని ప్రతి గ్రామంలో సేకరించిన మట్టి లేదా బియ్యపు నమూనాలను మండల స్థాయికి తీసుకువచ్చి అమృత కలశం లో నింపి ఆ అమృత కలశాన్ని మన దేశ రాజధాని అయిన ఢిల్లీకి పంపించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరితో మేరీ మట్టి– మేరా దేశ్ ప్రతిజ్ఞ చేయించి, మన దేశానికి ఆర్మీలో ఉండి సేవలు అందించిన వారిని గౌరవించుకోవడం ప్రతి వారి బాధ్యత ముదిగొండ, కొణిజర్ల మండలాలలోని అమృత కలశ యాత్రను మేళతాళాలతో, జాతీయ పతాకాలతో, కోలాటాలతో ర్యాలీగా ముదిగొండ స్కూల్ దగ్గర నుంచి సెంటర్ వరకు ర్యాలీగా జాతీయపతాలతో కళాకారుల బృందంతో నాట్యాలతో ఏర్పాటు చేసిన అమృత్ కలశం లో నింపి ఆ మట్టిని నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆఫీస్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్ కుమార్, ఎంపీవో సూర్యనారాయణ, సహకారంతో నిర్వాహకులు ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, ఏపిఎం వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం శాంతి, వాలంటీర్ జెట్టి లోకేష్ గాంధీ, ముదిగొండ మండల గ్రామ పంచాయతీలు సెక్రెటరీ, సిబ్బంది, మహిళా సంఘాలు, డ్వాక్రా సంఘాలు, యువత, విద్యార్థులు, ముదిగొండ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా వడ్డెర బతుకులు మారలేదు

## – పార్టీలు మారే... పాలకులు మారే.... వడ్డెర్ల బతుకులో ఎలాంటి మార్పు రాలేదు

## – రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల వెంకటరమణ



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా వడ్డెర్ల బతుకులో ఎలాంటి మార్పు రాలేదు అని రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు కాని,వడ్డెర్ల బతుకులో ఎలాంటి మార్పు లేదు అని, అన్ని రాజకీయ పార్టీలు వడ్డెర్లకు హామీలు ఇస్తూ అను నిత్యం మోసం చేస్తూ వస్తున్నాయి అని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాకైనా వడ్డెర్ల బతుకులు బాగుపడతాయని ఆశతో ఉన్నారు అని, తెలంగాణ రాష్ట్రంలో 35 లక్షల పై చిలుకు ఉన్న వడ్డెర్లను గుర్తించమని అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వంతో మొరపెట్టుకున్న ఎలాంటి ఫలితం లేద్దన్నారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ఎలాంటి గుర్తింపు లేదు అని, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని ఖండిస్తూ మన ఓటు మనకే వేసుకుందాం అనే నినాదంతో రాష్ట్రంలో పలుచోట్ల అసెంబ్లీ ఎలక్షన్లలో స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి వడ్డెర్ల సత్తా ఏంటో నిరూపిస్తామన్నారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి సహాయ సహకారాలు కావాలని మీడియా ప్రతినిధులను వారు కోరారు.

# హామీలను విస్మరించింది బిఆర్ఎస్ పార్టీ

## – కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గ్యారంటీలను అందుబాటులోకి తెస్తాం : నాయిని






హన్మకొండ, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం మరియు చేయూత ఈ 6 గ్యారంటీ స్కీంలను తక్షణమే అమలు చేస్తామని చెప్పారు. ప్రజా దీవన యాత్రలో భాగంగా నేడు నాన్య తండ, సిద్ధార్థ నగర్ మీదుగా సాగి బాబు క్యాంప్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కింది. మాయ మాటలతో డబ్బు మరియు పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకొని మరోసారి అధికారం చేజిక్కిన్చుకోవడాని కోసం మీ ముందుకు వస్తారు కాబట్టి ప్రజలు గమనించాలని అన్నారు. ఏ ఆకాంక్షల కోసం అయితే మనం తెలంగాణా రాష్ట్రము కోసం కొట్లాడినమో తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డాక అవి నెరవేర లేదు తెలంగాణా రాష్ట్రము ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్, సీనియర్ నాయకులు మొహమ్మద్ సమాద్, గోల్కొండ సాంబయ్య,జి శివ ప్రసాద్, మాలతి, డోర్తి, టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు కో–ఆర్డినేటర్ ఎం.పి. ఆనంద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం కూలిపోక ముందే

తిరుపతి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును వరస ఎన్నికలు కుదురుగా నిలవనిచ్చేట్లు లేవు. ఆయన పార్టీని బలోపేతం చేయాలని చేస్తున్న ప్రయత్నాలకు ఎన్నికలు అడ్డుపడుతున్నాయి. బద్వేలు ఉప ఎన్నిక నుంచి తప్పుకుని ఇక జిల్లాలను పర్యటించాలనుకుంటున్న సమయంలో కుప్పం నియోజకవర్గంలో మరో ఎన్నిక వచ్చి పడే అవకాశం కన్పిస్తుంది.

త్వరలో కుప్పం మునిసిపాలిటీకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నాయంటున్నారు.కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే చంద్రబాబు పట్టు కోల్పోయారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు కుప్పంలో రివర్స్ సీన్ కనిపిస్తుంది. ఇటీవల జరిగిన పరిషత్ ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కుప్పం నియోజకవర్గంలో వైసీపీ గెలుచుకుంది. పంచాయతీ ఎన్నికల్లోనూ చంద్రబాబుకు ఎదురుదెబ్బ తగిలింది. పంచాయతీ ఎన్నికలు అయిపోయిన వెంటనే చంద్రబాబు కుప్పం వెళ్లి పార్టీని గాడిన పెట్టే ప్రయత్నం చేశారు.కానీ పరిషత్ ఎన్నికల్లోనూ పార్టీకి కోలుకోలేని దెబ్బతగలడం, కుప్పం మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగే అవకాశముండటంతో చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో త్వరలోనే పర్యటిస్తారంటు న్నారు.

ముందు కాని చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో పర్యటించే అవకాశముంది. ఈసారి ఇక్కడ నాలుగు రోజుల పాటు చంద్రబాబు పర్యటించే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధా నంగా కుప్పంలోని టీడీపీ నేతలపై అసమ్మతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వీరిని కట్టడి చేసేలా చంద్రబాబు పర్యటన కొనసాగను ంది. అదే సమయంలో తనకు కుప్పం ప్రజల అండ ఎంత అవ సరమో చంద్రబాబు ప్రజలకు వివరించనున్నారు. మండలాల వారీగా నేతలతో సమావేశాలు జరపనున్నారు. దీంతో పాటు కు ప్పం మున్సిపాలిటీ పరిధిలో పార్టీ అభ్యర్థుల ఎంపికపై కూడా చంద్రబాబు ఈ సందర్భంగా దృష్టి పెట్టనున్నారు.

